https://vijayamdaily.com
# విజయం
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
సోమవారం / ఏప్రిల్ 24/ 2023
https://vijayamdaily.com

## ఖమ్మంలో
# నిరుద్యోగుల నిరసన

- హాజరుకానున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శులు
- భారీగా జన సమీకరణ చేస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ జెండాలతో తోరణాలతో నిండిపోయిన ఖమ్మం వైరా రోడ్డు
- పొన్నెకల్లు నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలను కల్పించకుండా పేపర్ లీకేజీలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని కి పిలుపునివ్వగా ఖమ్మం జిల్లాలోని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు కాదా ఈనెల 24 ఖమ్మంలో నిరసన ప్రదర్శన నిర్వహించగా ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు పాదయాత్ర ద్వారా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు ఈ మేరకు అన్ని రకాల 2లో..








# నిరుద్యోగ యువత ఛలో ఖమ్మం: సంభాని

- నిరుద్యోగులారా..రండీ.. నిరుద్యోగ నిరసన ర్యాలీని సక్సెస్ చేయండి
- రాబోయే ది ఇందిరమ్మ రాజ్యమే: వీహెచ్
- విలేకరుల సమావేశంలో కేంద్రంపై మండిపడిన కాంగ్రెస్ నేతలు

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని, నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకు ఖమ్మంలో ఈ నెల 24న చేపట్టే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని, నిరుద్యోగ యువత కదిలిరావాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో దేశంలో 2కోట్ల ఉద్యోగాలు, రాష్ట్రంలో ఇంటికి ఉద్యోగం ఇస్తానని మాయమాటలు చెప్పి మెప్పించి అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 9ఏళ్ళు గడిచిన ఉద్యోగాలు ఇవ్వకపోగా, పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ఉద్యమాల గుమ్మం ఖమ్మం..తెలంగాణ ఉద్యమ పోరాటం ప్రారంభమైన జిల్లా ఖమ్మం జిల్లా అని అన్నారు. ఉద్యోగాలు కోసం నిరుపేద యువకులు ఎంతో ప్రయాసపడి వ్యవసాయం చేస్తే వచ్చే డబ్బులను కూడా చదువులకు ఖర్చు చేసి ప్రాణాలను, భవిష్యత్తు ను తాకట్టు పెట్టి చదివితే ప్రభుత్వాలు పేపర్లను అమ్ముకుంటూ పేదప్రజల జీవితాలతో చెలగాటమాడు తున్నారని విమ్మర్శలు చేశారు. అందుకే నిరుద్యోగులకు అండగా ఉండాలనే ఆలోచనతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన ర్యాలీకీ పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత 3లో..






# ఖమ్మంలో నిరుద్యోగుల నిరసన

ఏర్పాట్లు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ తెలిపారు. జిల్లా సరిహద్దులు ఘన స్వాగతంకు నిరుద్యోగ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హైదరాబాదు నుంచి కమ్మరావు తన సందర్భంలో జిల్లా సరిహద్దులు భారీ జమ సమీకరణ ద్వారా చెప్పాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ భరణి మేరకు పాలే నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకత్వాన్ని బాధ్యతను అప్పగించింది అనంతరం ఖమ్మం రూరల్ మండలం లోని ఎన్నికల గ్రామంలో బైపాస్ రోడ్డు డౌన్లోడ్ వేలాదిమంది మోటార్ సైకిల్ ద్వారా ప్రజలు రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం చేసింది భారీ ఏర్పాటు చేశారు ఖమ్మం జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకులు ఎన్నికలు వరకు అక్కడ నుంచి నగరంలోని ఇల్లందు రోడ్డు వరకు వైరా రోడ్డు మొత్తం తోరణాలతో జెండాలతో నింపేయనున్నారు దీంతో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు కటౌట్లు ఓటింగ్లతో ఖమ్మం నిండిపోయింది నియోజవర్గం ఒక ఇంచార్జ్ నిరుద్యోగ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పిసిసి బీరు బీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇన్చార్జిలను ప్రకటించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పంపించడం జరిగింది, మధిర , వైరా నియోజకవర్గాలు ఇన్చార్జి వచ్చిన రాపోలు జయప్రకాష్ , ఆలేరు నియోజకవర్గం కి దొండేటి మల్లయ్య బాలు నాయక్ బెల్లం శ్రీనివాస్ తదితరులు ఆయా నియోజవర్గ కేంద్రాలకు ఇన్చార్జిలుగా నియమించడం జరిగింది. దీంతో ఇన్చార్జిలు కూడా జిల్లా వ్యాప్తంగా వారి కేటాయించిన జన సమీకరణ భారీ చేస్తున్నారు.

### 50వేల మంది టార్గెట్

విద్యార్థులు నిరుద్యోగుల కోసం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టే నిరుద్యోగ నిరచన ర్యాలీకి భారీగా జన సమీకరణ చేసేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, నగర కమిటీ అధ్యక్షుడు ఎండి జావిద్ ఆధ్వర్యంలో భారీగా జన సమీకరణ చేస్తున్నారు. ప్రతి మండలం నుంచి 2000 నుంచి 3000 వరకు జనాన్ని తరలించాలని నిర్ణయించారు దీంతో సుమారు ఆలేర్ నియోజకవర్గం నుంచి 10000 మంది తరలించాలని ఆలేరు నియోజకవర్గ నాయకులు ప్లాన్ చేస్తున్నారు అయితే రేవంత్ రెడ్డి వస్తున్నారని తెలిసిన యువకులు తమ వాహనాలను ఇప్పటికే సర్వదేసి సిద్ధం చేసుకున్నారు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తా ఉన్నాయి.



# దేశ్ కా నేత కెసిఆర్' షార్ట్ ఫిల్మ్

- త్వరలో షూటింగ్ ప్రారంభం
- జాతీయ రాజకీయాలలో కేసిఆర్ పాత్రపై చిత్రీకరణ
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ నెల చివరి వారంలో చిత్రీకరణ ప్రారంభం
- విలేకర్ల సమావేశంలో దర్శక నిర్మాత, జర్నలిస్ట్ షేక్ జానీపాషా

**ఖమ్మం, ఏప్రిల్ 23(విజయం న్యూస్) :**

'దేశ్ కా నేత కేసిఆర్' అనే షార్ట్ ఫిల్మ్ ను ఈ నెల చివరిలో ఖమ్మంలో చిత్రీకరణ నిర్వహిస్తున్నట్లు షార్ట్ ఫిల్మ్ దర్శక నిర్మాత, జర్నలిస్ట్ షేక్ జానీపాషా పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అదేవిధంగా జాతీయ రాజకీయాలలో ఆయన సంకల్పం తదితర పలు అంశాలపై చిత్రీకరించి ప్రజల్లోకి కేసిఆర్ పాలనను ఆయన సంకేతాన్ని చిత్రం ద్వారా తీసుకెళ్తున్నానని డైరెక్టర్ షేక్ జానీపాషా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, నాటి ఉద్యమ నేత, బంగారు తెలంగాణ లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి వేస్తున్న అడుగులు, టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితిగా నామకరణం చేసి, ధైర్య సహసాలతో జాతీయ రాజకీయాలలో కెసిఆర్ రాణించే తీరు తెన్నులు, భవిష్యత్ కార్యాచరణ భారతదేశ వ్యాప్త ప్రజలకు జరగబోయే అభివృద్ధి సంక్షేమ ఫలాలు తదితర అంశాలపై 'జాని క్రియేషన్స్' పతాకంపై 'దేశ్ కా నేత కెసిఆర్' అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని ఈనెల చివరి వారంలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మంలో 20శాతం, హైద్రాబాద్లో 80శాతం షూటింగ్ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీ చిత్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన మరో హీరోయిన్ వశిష్ఠ చౌదరి, నమస్తే సేట్ జీ (ఫేమ్) హీరోయిన్ స్వప్న చౌదరి అమ్మినేని, ప్రేమశక్తి ఫేమ్ హీరోయిన్ షహరీ, సీనియర్ బుల్లితెర, వెండితెర నటులు షేక్ లాల్ జాన్ పాషా, సీనియర్ నటులు కోటయ్య, శోభన్, శారధ, జబర్దస్ తారాగణం తదితరులు ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ లో నటించనున్నట్లు తెలిపారు. ఈ డాక్యుమెంటరీ చిత్రం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై ప్రజలు లబ్ధిపొందుతున్న తీరుతెన్నులు, సిఎం కెసిఆర్ జాతీయ స్థాయిలో వేస్తున్న అడుగులు, ఆయన అంతిమ లక్ష్యం పలు అంశాలపై ఈ డాక్యుమెంటరీ చిత్రం ప్రధాన ఇతివృత్తంగా ఉంటుందన్నారు. ఫ్యామిలీ డ్రామాతో



చిత్రీకరణ సాగుతూ.. తెలంగాణ నటీనటులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. 90 సెకన్ల నిడివిగల ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్లలో ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. డాక్యుమెంటరీ పూర్తి చిత్రం 12 నుండి 15 నిమిషాలు ఉంటుందన్నారు. చిత్రీకరణ అనంతరం మంత్రి కేటీఆర్ చేత పోస్టర్ ఆవిష్కరణ, ముఖ్యమంత్రి కెసిఆర్ చేత పూర్తి చిత్రంను ఆవిష్కరించేవిధంగా సన్నాహాలు చేస్తున్నట్లు దర్శక నిర్మాత, సీనియర్ జర్నలిస్ట్ షేక్ జానీపాషా పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీనియర్ నటులు షేక్ లాల్ జాన్ పాషా, శోభన్, కోటయ్య, శారధ నటీనటులు పాల్గొన్నారు.






## జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పురపాలక శాఖ కమిషనర్

**(కూసుమంచి -విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళ చెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ అడ్మినిస్ట్రేటివ్ కమిషనర్ నలజాల సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్బంగా స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సీతారామానుజాచార్యులు, స్వామినాథ్, కమిషనర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాషష్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయం ఆలయంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, అభివృద్ధికి తోడ్పాటును ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బూర్లే వీరబాబు పాల్గొన్నారు.



## పాలేరు ఎమ్మెల్యేకు విద్యార్థిని అరుదైన గిఫ్ట్

### విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే కందాళ

**(కూసుమంచి -విజయం న్యూస్)**

పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఓ విద్యార్థిని అరుదైన గిఫ్ట్ ఇచ్చింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామ పంచాయితీ రాజు తండా కు చెందిన వంకడోతు శంకర్ కుమార్తె అయిన వంకేడోతు సుప్రియా తన స్వహస్థలతో చెయ్యితో పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి చిత్రాన్ని గీసి స్వయంగా తన చేతుల మీదుగా ఎం.ఎల్.ఏ ఉపేందర్ రెడ్డి కి బహుకరించటం జరిగింది..ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ సుప్రియాను ఇంకా మంచిగా చుదువుకొని మంచి పేరు మంచి జాబ్ సంపాదించాలి అని చెప్పి అభినందించడం జరిగింది...ఈ కార్యక్రమనికి కూసుమంచి ఎం.పి.పి బానోతు శ్రీనివాస్ నాయక్, మల్లాయిగూడెం సర్పంచ్ బాదావత్ బిబ్లీ, కూసుమంచి ఎస్.టి సెల్ వైస్ ప్రెసిడెంట్ బాదావత్ వెంకట్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఛలో ఖమ్మం: సంభాని

తరలి రావాలని కోరారు.

### రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే: వీహెచ్

రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని మాజీ ఎంపీ, మాజీ పీసీసీ అధ్యక్షుడు వీహెచ్ హనుమంత్ రావు జోస్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని దేశ ప్రజలు చూస్తున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాన్ని కేంద్రప్రభుత్వం రాజకీయ కుట్రతో ఎంపీ పదవిపై వేటు వేశారని అన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై దేశ ప్రజలు గుర్రుగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా కేంద్రానికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, బెల్లం శ్రీనివాస్, బాలు నాయక్, రాపోలు జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ తదితరులు హాజరయ్యారు

# రైతన్నల కడుపు కొడుతున్న ప్రభుత్వం: బీపీ నాయక్

## పరిహారం అందక రోడ్డెక్కిన రైతన్నలు

**(తల్లాడ ఏప్రిల్ 23-విజయం న్యూస్):**



అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే, ఆ నష్టపరిహార అందక రోడ్డెక్కిన రైతులకు సంఘీభావం తెలుపుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల బాధలను కోసలను విన్నారు, నష్టపోయిన రైతులకు 50వేల రూపాయల పరిహారం అందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 10000 ప్రకటించి ఆ పరిహారాన్ని కూడా నిజమైన రైతులకు అందజేయడంలో ఎన్నో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని, స్థానిక బీఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీలు రాజకీయ జోక్యంతో అధికారులను సైతం పక్కదోవ పట్టించి వాస్తవంగా సాగు చేయని రైతుల పేర్లను, వారి అనుకూల కుటుంబాల పేర్లతో, భీడు భూములకు, అద్దగోలు లెక్కతో పరిహార జాబితాను తయారు చేశారని దీని ద్వారా నిజమైన రైతులకు సుమారు 350 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు రైతులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రైతులకు నష్టపరిహారం అందించడంలో రాజకీయ జోక్యం ఎందుకని, ఏకపక్ష నిర్ణయాలతో నిజమైన రైతుల నోట్లో మట్టి కొట్టొద్దని అన్నారు. ఒక్క అల్లపాడు గ్రామంలోనే సుమారు 200 రైతులకు అన్యాయం జరిగిందని, స్థానిక బీఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కనుసన్నల్లో జరిగిందని, శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేయకుండా రూపొందించిన ఈ జాబితాను వెంటనే రద్దు చేయాలని నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి బాధిత రైతులు అందరికీ న్యాయం చేయాలని నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని, సదరు నాయకుల పైన చర్యలు, బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో భారీ రైతు ర్యాలీగా ఏవో,ఎమ్మార్వో కార్యాలయాన్ని, కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు జంపాల రవి, కాలసాని పరశురాం, మరీదు పరశురాముడు కాంగ్రెస్ నాయకులు బుంగ రాములు, మరీదు ప్రసాద్, షేక్ దస్తగిరి, వేల్పుల రమేష్, విరంకి తిరుపతిరావు, పొంగులేటి వర్గ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, మల్లాది లింగయ్య, కాలసాని నాగేశ్వరరావు, గ్రామ రైతులు మంద శ్రీనివాసరావు, రాంబాబు, నాగభూషణం, బొమ్మగాని సాంబయ్య, కందుల శ్రీనివాసరావు, తిరుపతిరావు, భారీగా రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి

**విలేకరుల సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ మల్లయ్య**

**కూసుమంచి, ఏప్రిల్ 23(విజయం న్యూస్):**



నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా 9ఏళ్ల నుంచి నాన్చుతున్న తెలంగాణ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వంను నిలదీసేందుకు, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు, అలాగే పేపర్ లీకేజీ నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఈనెల 24న ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరువుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పాలేరు నియోజకవర్గం ఇన్ చార్జీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి తోండెటి మల్లయ్య కోరారు. కూసుమంచి మండలం కేంద్రంలోని మిని గాంధీభవన్ లో పీసీసీ జనరల్ సెక్రటరీ రాపోలు జయప్రకాష్ తో కలిసి మల్లయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసేందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీకి భారీగా నిరుద్యోగులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కూసుమంచి మండలం నుంచి 2వేల మోటార్ సైకిల్ ద్వారా పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, జిల్లా నాయకులు ఎండి హాఫీజుద్దిన్, కొరివి వెంకటరత్నం, పెంద్ర అంజయ్య, దాసరి వెంకన్న, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ శరత్ గౌడ్, సీనియర్ నాయకులు బానోతు పీర్యానాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, బొంగా నాయక్, బెల్లంకొండ కిరణ్ కుమార్ గౌడ్, బుస్సా మాదవ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మీరా సాహెబ్ తదితరులు హాజరయ్యారు.

# అకాల వర్షం..దారుణ నష్టం

**రైతులను ఆదుకోవాలి**

**ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ**

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**



అకాల వర్షానికి పాలేరు నియోజకవర్గంలో రైతులు పండించిన పంటకు తీవ్ర నష్టం జరిగిందని, తద్వారా చాలా మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తుందని ముందుగానే పట్టాలు కప్పినా..నీళ్లు ధాన్యంలోకి వచ్చి చేరాయి. ధాన్యం మొత్తం తడిసిపోయింది.కొనుగోలు కేంద్రాలు తెరవక పోవడం వల్లే రైతన్నాలు లక్షల రూపాయలలో నష్టపోయారు,అకాల వర్షంతో నష్టపోయినా ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి, స్థానిక ఎమ్మెల్యే తడిసిన వడ్లను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి,లేని పక్షంలో రైతులతో కలిసి యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఖిఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

## 24న ఖమ్మంలో నిరుద్యోగ నిరసన దీక్ష ర్యాలీ..

**(ఖమ్మం -విజయం న్యూస్)**



నిరుద్యోగ నిరసన దీక్ష ర్యాలీని ఈనెల 24న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామా అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ప్రారంభమయి పాత బస్టాండ్ వరకు సాగే ర్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటూ ఇతర సీనియర్ నాయకులు పాల్గొనున్నట్లు వెల్లడించారు. సాయంత్రం 4 గం. ర్యాలీ మొదలవుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండి ర్యాలీ ని విజయవంతం చేయాలని కోరారు.



# రాష్ట్రం మాదిరిగా దేశం కూడా సుభిక్షంగా ఉండాలి

- **బల్కంపేట ఎల్లమ్మ తల్లిని వేడుకున్న ఎంపీ వద్దిరాజు**
- **కేసీఆర్ నాయకత్వం దేశానికి అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు: ఎంపీ రవిచంద్ర**
- **సోదరులు,కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర**
- **బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు విందు ఇచ్చిన ఎంపీ రవిచంద్ర**

**(ఖమ్మం -విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం మాదిరిగానే దేశం సుభిక్షంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బల్కంపేట ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.వద్దిరాజు వంశస్తులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మీ,కిషన్, శశిరేఖ, దేవయ్య, ఇందిర, వెంకటేశ్వర్లు,ఉమామహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవిచంద్ర తెలంగాణ మాదిరిగానే దేశం కూడా సుభిక్షంగా ఉండేలా, కేసీఆర్ నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా జీవించేలా చూడాల్సిందిగా ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. తెలంగాణ అన్ని రంగాలలో ప్రగతిపథాన పరుగులు పెడుతుండడాన్ని చూసి కేసీఆర్ సమర్ధవంతమైన నాయకత్వం, సుపరిపాలన తమకు కూడా కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఆలయ ముఖద్వారం వద్ద వద్దిరాజు వంశసులకు ఇవో అన్నపూర్ణ, వేదపండితులు,అధికారులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు .వారికి వేద పండితులు అమ్మ వారి శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదాలు బహుకరించి ఆశీర్వదించారు. వీరితో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం వారందరికి రవిచంద్ర విందు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి సుమారు 300మంది హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న వారిలో జల వనరుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వి.ప్రకాష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్దార్ పుటం పురుషోత్తం రావు, ఆర్జేసీ కృష్ణ,గుండ్లపల్లి శేషగిరిరావు, ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్, మున్నూరుకాపు ప్రముఖులు కనకయ్య,విష్ణు జగతి,తూడి ప్రవీణ్,మరికల్ పోత సుధీర్ కుమార్,పత్తి శ్రీనివాస్,వెంపటి ఉపేందర్,భద్రి గోరెంట్ల,యువ తేజాలు కార్తీక్, నానబాల హరీష్, జెన్నాయికోడే జగన్మోహన్, గుమ్మడెల్లి హరీష్, జెన్నాయికోడే చంద్రశేఖర్, గుమ్మడెల్లి ప్రశాంత్,ఎంపీ రవిచంద్ర తమ్ముళ్లు మోహన్, పెద్ద వెంకన్న, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు
- నిరుద్యోగులను, రైతులను ఆదుకోవాలి
- విలేకరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వి. హన్మంతు రావు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు వి హెచ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులకు పంట ఉత్పత్తులు నిల్వచేసుడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షాలతో దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగులను, రైతులను కేసీఆర్ నిలువునా మోసం చేస్తున్నారని మండి పడ్డారు.రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటదని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై కొట్లడుతున్నరాని అన్నారు. అందుకే వారిపై లేని పోని అవాకులు చెవాకులు పేలి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని అన్నారు. ఇది ప్రశ్నించినందుకు రాహుల్ పై అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించారని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి యెనిమిది ఏండ్లు అవుతున్న ఇంతవరకు ఓబీసీ రిజర్వేషన్ గురించి మాట్లాడలేదని ప్రశ్నించారు. మోడీ కి తన బీనామిల పై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై లేదని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ మోడీ తోడు దొంగలని ఆయన దేశాన్ని, ఈయన రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఇద్దరి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 24న జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని దీనికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ ర్యాలిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ మత్రి సంబాని చంద్రశేఖర్ మాట్లాడుతూ..పోరాటాల పురిటగడ్డ ఖమ్మం అని ఖమ్మం నుండి ఏ ఉద్యమం మొదలు పెట్టిన అది ఖచ్చితంగా విజయవంతం అవుతుందని అన్నారు. నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ పోరుబాట నిర్వహిస్తున్నామని ఈ ఉద్యమంతో అధికార పార్టీ వెన్నుల్లో వణుకు పుట్టించాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు దొరుకుతాయని అన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు 2500 నిరుద్యోగ భృతి కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.అనంతరం జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.. నిరుధ్యోగ నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, మల్లయ్య, రాపోలు జయప్రకాష్, బెల్లం శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, కొత్త సీతారాములు, బొడ్డు బొందయ్య, బేహెచ్ రబ్బానీ, మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ పాల్గొన్నారు.




# ఈటల రాజకీయ పరిజ్ఞానం లేదు

- ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్‌పై ఆరోపణ
- దమ్ముంటే ప్రజా సమస్యలపై కొట్లాడు
- రేవంత్‌పై ఆరోపణలు ఖండించిన విహెచ్

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

ఈటల రాజేందర్ రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు వి హెచ్ ఆరోపించారు.మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఈటల చేసిన ఆరోపణలు ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ... ఈటేల బీజేపి చేసిన తప్పును కప్పి పుచ్చే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు.ప్రజా సమస్యలను వదిలేసి కాంగ్రెస్ పై నిరాదరా అరోపణపలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజెపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న రాజేందర్ రాష్ట్రంలో కే సీ ఆర్ అవినీతి పై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఏ అధికారం లేకపోయినా సీఎం కే సీ ఆర్ పై కేసులు పెట్టిన దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి సభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఏమ్మెల్సి పోట్ల నాగేశ్వరావు, బెల్లం శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, కొత్త సీతారాములు, బొడ్డు బొందయ్య, బేహెచ్ రబ్బానీ, మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని...ఎమ్మెల్సీ తాత మధుకి వినతి

### జేపీఎస్ జిల్లా అధ్యక్షులు సాలె ఉపేందర్

తిరుమలాయపాలెం ఎప్రిల్ 23(విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పంచాయతీ కార్యదర్శి రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శి జిల్లా అధ్యక్షులు సాలె ఉపేందర్ రావ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెద్ద గ్రామ పంచాయతీలతోపాటు తండాలను పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రెటరీ నియమించి గ్రామ అభివృద్ధికి లక్ష్యంగా చేస్తున్న సమయంలో అందరూ బాగా కృత్ చేసి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డులలో తెలంగాణ ప్రభుత్వానికి అగ్రస్థానం నిల్పడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించారు ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నియమించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారిని రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని వేడుకోని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని కి సమస్యల తో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు.

## నేటి నుంచి జిల్లాలో ఎంపీ నామ పర్యటన

### కల్లూరు ఆత్మీయ సమావేశానికి మంత్రులు హరీష్ రావు పువ్వాడతో కలసి హాజరు

ఖమ్మం, ఏప్రిల్ 23(విజయం న్యూస్) :

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ నెల 24వ తేదీ సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించ నున్నారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం కల్లూరులో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు,రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పాల్గొంటారు .ఈ సందర్భంగా జిల్లాలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లోను, పార్టీ ఆత్మీయ సమావేశాల్లోనూ నామ పాల్గొంటారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను నామ పరామర్శిస్తారు.పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.